25-11-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - జ్ఞాన బుల్ బుల్ గా అయి రోజంతా జ్ఞానాన్ని వినిపిస్తూ ఉన్నట్లయితే లౌకిక మరియు పారలౌకిక మాత-పితలను ప్రత్యక్షము చేయగలుగుతారు"

ప్రశ్న:- "తమకు తాము చేసిన చింతనతో నషా ఎక్కుతుంది" అన్న నానుడి ఉంది, దీని భావార్థము ఏమిటి?

జవాబు:- తమకు తాముగా చేయడం అనగా బుద్ధియోగాన్ని ఇటూ-అటూ భ్రమింపజేయకుండా ఒక్క తండ్రిని స్మృతి చేయడము. ఒక్క తండ్రే బుద్ధిలో గుర్తున్నట్లయితే నషా ఎక్కుతుంది. కానీ ఇందులో దేహాభిమానం ఎన్నో విఘ్నాలను కలిగిస్తుంది. కొద్దిగా ఏదైనా అనారోగ్యం వస్తే వ్యాకులత చెందుతారు, మిత్ర-సంబంధీకులు గుర్తుకొస్తారు, అందుకే నషా ఎక్కదు. యోగములో ఉన్నట్లయితే నొప్పి కూడా తగ్గిపోతుంది.

పాట:- నీవు నిదురించి రాత్రిని పోగొట్టుకున్నావు... (తూనే రాత్ గవాయీ సో కే...)

ఓం శాంతి. ఈ విషయాలన్నీ శాస్త్రాలలో కూడా రాయబడి ఉన్నాయి. వీటిని పరస్పరం ఒకరికొకరు అర్థం చేయిస్తారు కూడా. గురువులు అనేక రకాల మతాలను ఇస్తూ ఉంటారు. చాలా మంచి-మంచి భక్తులు ఒక గదిలో కూర్చుండిపోయి, గోముఖము అనే ఒక సంచి ఉంటుంది, అందులో చేయి పెట్టి మాలను తిప్పుతారు. ఇది కూడా నేర్పించబడిన ఒక ఫ్యాషనే. ఇప్పుడు తండ్రి చెప్తున్నారు - వీటన్నింటినీ వదిలేయండి. ఆత్మ తన తండ్రిని స్మృతి చేయాలి. ఇందులో మాలను తిప్పే విషయమేమీ లేదు. అన్నింటికన్నా మంచి పాట శివాయ నమః అనే పాట. ఈ పాటలోనే - నీవే తల్లివి, తండ్రివి అని అర్థం చేయించడం జరుగుతుంది. భగవంతుడినే రచయిత, తండ్రి అని అంటారు. వారిని రచయిత అని అంటున్నారంటే మరి వారు ఏం రచిస్తారు? తప్పకుండా వారు కొత్త ప్రపంచాన్నే రచిస్తారు అని అందరూ భావిస్తారు. నీవే తల్లివి, తండ్రివి, మేము నీ పిల్లలము... అని పాడుతారు కూడా. కావున మొదటి విషయము - ఈశ్వరుడు అందరికీ తండ్రి, తండ్రి ఉన్నారంటే మరి తల్లి కూడా తప్పకుండా కావాలి. తల్లి లేకుండా రచించలేరు. కేవలం వారు ఎలా రచిస్తారు అన్నదే ఎవరికీ తెలియదు. రెండవ విషయము - పరస్పరం అందరూ సోదరీ-సోదరులు అవుతారు. కావున ఇక వికారాల దృష్టి కలగలేదు. అందరికీ తల్లి-తండ్రి ఒక్కరే కదా. ఈ పాయింటు అర్థం చేసుకునేందుకు మరియు అర్థం చేయించేందుకు చాలా బాగుంది. మూడవ విషయము - తప్పకుండా తండ్రి సృష్టిని రచించి ఉంటారు. మనం వారికి పిల్లలుగా ఉండేవారము, ఇప్పుడు మళ్ళీ అలా అయ్యాము. 84 జన్మల చక్రము పూర్తయిన తర్వాత మళ్ళీ ఇప్పుడు తల్లి-తండ్రికి చెందినవారిగా అయ్యాము. భక్తి మార్గంలో వీరి గాయనమే జరుగుతుంది. మాత-పిత సృష్టిని రచిస్తారు, వారికి పిల్లలుగా అవుతాము కావున తప్పకుండా అపారమైన సుఖాన్ని ఇస్తారు. పరమాత్మ మాత-పిత కూడా అవుతారు, టీచరు కూడా, గురువు కూడా అని ఎవ్వరికీ తెలియదు.

బ్రహ్మా సంతానమైన మనము పరస్పరం సోదరీ-సోదరులము, బ్రహ్మాకుమార-కుమారీలుగా పిలువబడతారు కూడా. మనల్ని రచించేవారు కూడా ఆ తండ్రే. అపారమైన సుఖాన్ని పొందేందుకు మాత-పితల నుండి రాజయోగాన్ని నేర్చుకుంటున్నారు. ఎప్పుడైతే మనం దుఃఖములో ఉంటామో, అప్పుడు అపారమైన సుఖము లభిస్తుంది. అంతేకానీ, భవిష్యత్తులో సుఖములో ఉన్నప్పుడు వచ్చి శిక్షణను ఇస్తారని కాదు. ఎప్పుడైతే మనం దుఃఖములో ఉంటామో, అప్పుడు సుఖములోకి వెళ్ళేందుకు శిక్షణ లభిస్తుంది. ఆ మాత-పితయే వచ్చి సుఖాన్ని ఇస్తారు. ఆడమ్ మరియు ఈవ్ ఎంతో ప్రసిద్ధమైనవారు. వారు కూడా తప్పకుండా భగవంతుని సంతానమే. మరి భగవంతుడు ఎవరు?

తండ్రి ఏ జ్ఞానాన్ని అయితే ఇస్తారో, అది అన్ని ధర్మాలవారి కొరకు ఉంది అని పిల్లలకు తెలుసు. ఆ తండ్రి నుండి మొత్తం ప్రపంచము యొక్క బుద్ధియోగము తెగిపోయి ఉంది. మాయా భూతము బుద్ధియోగాన్ని జోడించనివ్వదు, అది ఇంకా బుద్ధియోగాన్ని తెంచేస్తూ ఉంటుంది. తండ్రి వచ్చి ఆ భూతముపై విజయాన్ని ప్రాప్తింపజేస్తారు. ఈ రోజుల్లో ప్రపంచములో రిద్ధి-సిద్ధులు చేసేవారు కూడా ఎందరో ఉన్నారు. ఈ ప్రపంచమే భూతాల ప్రపంచము. కామ వికారము రూపీ భూతము ఒకరికొకరు ఆదిమధ్యాంతాలు దుఃఖమునిచ్చుకునేలా చేస్తుంది. ఒకరికొకరు దుఃఖమునిచ్చుకోవడం భూతాల పని. సత్యయుగములో భూతాలు ఉండవు. ఘోస్ట్ (భూతము) అన్న పేరు బైబిల్ లో ఉందని అర్థం చేయించడం జరిగింది. రావణుడు అనగా భూతము, ఇది ఉన్నదే భూతాల రాజ్యము. రామ రాజ్యమైన

సత్యయుగములో భూతాలు ఉండవు. అక్కడ అపారమైన సుఖము ఉంటుంది.

ఓం నమః శివాయ అనే పాట చాలా బాగుంది. శివుడు తల్లి-తండ్రి. బ్రహ్మ, విష్ణు, శంకరులను తల్లి-తండ్రి అని అనరు. శివుడినే తండ్రి అని అంటారు. ఆడమ్, ఈవ్ అనగా బ్రహ్మ, సరస్వతులు ఇక్కడే ఉండేవారు. అక్కడ క్రిస్టియన్లు గాడ్ ఫాదర్ ను ప్రార్థన చేస్తారు. ఈ భారత్ మాత-పిత యొక్క ఊరు. వారి జన్మయే ఇక్కడ జరిగింది. కావున ఇలా అర్థం చేయించాలి - మీరు తల్లి-తండ్రి అని పాడుతున్నారంటే పరస్పరం సోదరీ-సోదరులైనట్లు కదా. ప్రజాపిత బ్రహ్మ ద్వారా రచనను రచిస్తారు. వారు దత్తత తీసుకుంటారు. సరస్వతి కూడా దత్తత తీసుకోబడ్డారు. ప్రజాపిత బ్రహ్మ దత్తత తీసుకున్నారు, కావుననే ఇంతమంది బ్రహ్మకుమార-కుమారీలుగా అయ్యారు. శివబాబా దత్తత తీసుకునేలా చేస్తూ ఉంటారు. కొత్త సృష్టి బ్రహ్మ ద్వారాయే రచింపబడుతుంది. అర్థం చేయించేందుకు ఎన్నో యుక్తులు ఉన్నాయి. కానీ పూర్తిగా అర్థం చేయించరు. ఈ శివాయ నమః అనే పాటను అన్నిచోట్ల వినిపిస్తూ ఉండండి అని బాబా ఎన్నో సార్లు అర్థం చేయించారు. మనం ఆ మాత-పితలకు పిల్లలుగా ఎలా అవుతాము? అది కూర్చొని అర్థం చేయిస్తారు. బ్రహ్మ ద్వారా కొత్త సృష్టిని స్థాపన చేసారు. ఇప్పుడు ఇది కలియుగ అంతిమము, మళ్ళీ సత్యయుగాన్ని స్థాపన చేస్తున్నారు. బుద్ధిలో ధారణ చేయాలి. జ్ఞానము చాలా సహజము. మాయా తుఫానులు జ్ఞాన-యోగాలలో నిలవనివ్వవు. బుద్ధి తికమక పడుతుంది. భగవంతుడైన రచయిత అయితే అందరికీ ఒక్కరే అని సదా అర్థం చేయిస్తూ ఉండాలి, ఫాదర్ అని అందరూ అంటారు కదా. ఆ నిరాకారుడు జనన-మరణ రహితుడు. బ్రహ్మ, విష్ణు, శంకరులకు సూక్ష్మ శరీరము ఉంది. మనుష్యులు 84 జన్మలను ఇక్కడే తీసుకుంటారు, సూక్ష్మ వతనములోనైతే తీసుకోరు. మనం మాత-పితలకు పిల్లలము అని మీకు తెలుసు. మనం కొత్త పిల్లలము. తండ్రి దత్తత తీసుకున్నారు. ప్రజాపిత బ్రహ్మ ఉన్నారంటే మరి ఎంతమంది ప్రజలు ఉంటారు? తప్పకుండా దత్తత తీసుకొని ఉంటారు. బ్రహ్మకు ఎన్నో భుజాలను చూపిస్తారు, కానీ అర్థము ఏమీ అర్థము చేసుకోరు. చిత్రాలేవైతే వెలువడ్డాయో మరియు శాస్త్రాలేవైతే వెలువడ్డాయో, ఇవన్నీ డ్రామాపై ఆధారపడి ఉన్నాయి. బ్రహ్మ యొక్క పగలు ఉండేది, తర్వాత భక్తి మార్గం ప్రారంభమయ్యింది, అది కొనసాగుతూ వస్తోంది. ఈ రాజయోగాన్ని తండ్రే వచ్చి నేర్పిస్తారు. ఇది స్మృతిలో ఉండాలి.

"తమకు తాము చేసిన చింతనతో నషా ఎక్కుతుంది" అని అంటారు కదా. కానీ బుద్ధియోగము తండ్రితో జోడించబడి ఉండాలి. ఇక్కడైతే అనేకుల బుద్ధియోగము భ్రమిస్తూ ఉంటుంది. పాత ప్రపంచపు మిత్ర-సంబంధీకులు మొదలైనవారి వైపు ఉంటుంది లేదా దేహాభిమానములో చిక్కుకొని ఉంటారు. కాస్త అనారోగ్యం వస్తే వ్యాకులత చెందుతారు. అరే, యోగములో ఉన్నట్లయితే నొప్పి మొదలైనవి కూడా తగ్గిపోతాయి. యోగము లేకపోతే వ్యాధులు మొదలైనవి ఎలా దూరమవుతాయి? ఆలోచించాలి - మాత, పితలెవరైతే నంబర్ వన్ పావనులుగా అవుతారో, వారే మళ్ళీ అందరికన్నా ఎక్కువ కిందకు దిగుతారు, వారు ఎంతో అనుభవించేది ఉంటుంది కానీ యోగములో ఉంటున్న కారణముగా అనారోగ్యము దూరమైపోతూ ఉంటుంది, లేకపోతే వీరు అందరికన్నా ఎక్కువగా అనుభవించాల్సి ఉంటుంది. కానీ యోగబలముతో దుఃఖాలు దూరమవుతాయి మరియు బాబా నుండి మేము అపారమైన స్వర్గ సుఖాన్ని తీసుకుంటాము అని ఎంతో సంతోషములో ఉంటారు. చాలామంది పిల్లలు స్వయాన్ని ఆత్మగా భావించరు. రోజంతా దేహముపైనే ధ్యానము ఉంటుంది.

బాబా వచ్చి జ్ఞానాన్ని వినిపించడం నేర్పిస్తారు. కావున మీరు జ్ఞాన బుల్ బుల్ గా అవ్వాలి. బయట చిన్న, చిన్న పిల్లలు చాలా మంచివారు ఉన్నారు, వారు జ్ఞానాన్ని వినిపిస్తూ ఉంటారు. భీష్మ పితామహులు మొదలైనవారికి కూడా కుమారీల ద్వారా జ్ఞానాన్ని ఇచ్చారు. చిన్న-చిన్న పిల్లలను నిలబెట్టాలి. చిన్న పిల్లలు లౌకిక మరియు పారలౌకిక తల్లి-తండ్రిని ప్రత్యక్షము చేస్తారు. ఇహ-పరలోకాలలో సుఖముగా ఉండటము గురించి చెప్తారు కదా. కావున లౌకిక మాత-పితలను కూడా పైకి లేపాల్సి ఉంటుంది. చిన్న-చిన్న పిల్లలు తమ తల్లిదండ్రులను పైకి తీసుకురావడాన్ని కూడా మీరు చూస్తారు. కుమారీకి ఎంతో గౌరవం ఉంటుంది. కుమారీకి అందరూ నమస్కరిస్తారు. శివశక్తి సైన్యములో అందరూ కుమారీలే. మాతలు కూడా ఉన్నారు కానీ వారు కూడా కుమారీలుగానే పిలవబడతారు కదా. మంచి-మంచి కుమారీలు వెలువడుతారు. చిన్న-చిన్న కుమార్తెలే బాగా ప్రత్యక్షము చేస్తారు. కొంతమంది చిన్న కుమార్తెలు చాలా బాగున్నారు. కానీ కొంతమందిలో మోహం కూడా ఎంతో ఉంది కదా. ఈ మోహం చాలా అశుద్ధమైనది. ఇది కూడా ఒక భూతమే, ఇది తండ్రి నుండి విముఖులుగా చేసేస్తుంది. భూతమైన మాయ యొక్క పనే పరమపిత పరమాత్మ నుండి విముఖులుగా చేయడం.

ఈ ఓం నమః శివాయ అన్న పాట అన్నింటికన్నా బాగుంది. నీవే తల్లివి, తండ్రివి... అన్న పదాలు ఇందులో నుండే

ఉంటాయి. చాలావరకు రాధా-కృష్ణుల మందిరములో జంటనే చూపిస్తారు. గీతలో శ్రీకృష్ణునితోపాటు రాధ పేరు లేదు. శ్రీకృష్ణుని మహిమ పేరు - వారు సర్వ గుణ సంపన్నుడు, 16 కళలు సంపూర్ణుడు... శివుని మహిమ పేరు. శివునికి హారతి ఇచ్చేటప్పుడు ఎంతగా మహిమను గానం చేస్తారు. అర్థమేమీ తెలియదు. పూజ చేస్తూ-చేస్తూ అలసిపోయారు. మమ్మా, బాబా మరియు బ్రాహ్మణులైన మనము అందరికన్నా ఎక్కువ పూజారులుగా అయ్యామని మీకు తెలుసు. ఇప్పుడు మళ్ళీ వచ్చి బ్రాహ్మణులుగా అయ్యాము, ఇందులో కూడా నంబరువారుగా ఉన్నారు. కర్మభోగము కూడా ఉంటుంది, దానిని యోగముతో తొలగించుకోవాలి. దేహాభిమానాన్ని తెంచివేయాలి. తండ్రిని స్మృతి చేసి చాలా సంతోషముగా ఉండాలి. మాత-పితల నుండి మనకు ఎంతో అపారమైన సుఖము లభిస్తుంది. బాబా నుండి నాకు వారసత్వం లభిస్తుంది అని ఈ బ్రహ్మ అంటారు కదా. బాబా నా రథాన్ని అద్దెకు తీసుకున్నారు. ఇప్పుడు బాబా ఈ రథాన్ని పాలన చేస్తారు. ఇంతకుముందు - ఆత్మనైన నేను ఈ రథానికి తినిపిస్తున్నాను అని భావించేవాడిని. ఇది కూడా రథమే కదా. ఇప్పుడు - దీనికి తినిపించేవారు వారే అని అంటారు. ఈ రథాన్ని సంభాళించాలి. గుర్రముపైకి యజమానులు ఎక్కేటప్పుడు ఆ గుర్రానికి తమ చేతితో తినిపిస్తారు, ఒక్కోసారి దాని వీపుపై నిమురుతారు, చాలా పాలన చేస్తారు ఎందుకంటే దానిపై స్వారీ చేస్తారు. మరి బాబా వీరిపై స్వారీ చేస్తున్నారంటే బాబా వీరి పాలన చేయరా? బాబా స్నానం చేసేటప్పుడు ఏమనుకుంటారంటే - నేను కూడా స్నానం చేస్తున్నాను, బాబాకు కూడా చేయించాలి ఎందుకంటే వారు కూడా ఈ రథాన్ని అద్దెకు తీసుకున్నారు కదా. శివబాబా అంటారు - నేను కూడా నీ శరీరానికి స్నానం చేయిస్తాను, తినిపిస్తాను. నేను తినను, శరీరానికి తినిపిస్తాను. బాబా తినిపిస్తారు, తినరు. స్నానము చేసే సమయములో, విహరించే సమయములో ఇటువంటి రకరకాల ఆలోచనలు కలుగుతూ ఉంటాయి. ఇది అనుభవానికి సంబంధించిన విషయము కదా. బాబా స్వయం కూడా అంటారు - అనేక జన్మల అంతిమ జన్మలో నేను ప్రవేశిస్తాను. వీరికి వీరి జన్మల గురించి తెలియదు, నాకు తెలుసు. బాబా మళ్ళీ మాకు జ్ఞానాన్ని ఇస్తున్నారు అని మీరంటారు. స్వర్గ వారసత్వాన్ని తీసుకోవాలి. సత్యయుగములోనైతే రాజులు, ప్రజలు మొదలైనవారందరూ ఉంటారు. తండ్రి నుండి పూర్తి వారసత్వాన్ని తీసుకునేందుకు పురుషార్థం చేయాలి. ఇప్పుడు తీసుకోకపోతే ఇక కల్ప-కల్పమూ మిస్ అవుతూ ఉంటారు, ఇంతటి ఉన్నతమైన పదవిని పొందలేరు. ఇది జన్మ-జన్మాంతరాల అవకాశము కావున శ్రీమతముపై ఎంతగా నడవాలి! కల్ప-కల్పమూ నిమిత్తము అవుతారు. కల్ప-కల్పమూ వారసత్వాన్ని తీసుకుంటూ వచ్చారు. ఈ చదువు కల్ప-కల్పాంతరాల కొరకు ఉంది. దీని పట్ల చాలా ధ్యానము ఉంచాల్సి ఉంటుంది. 7 రోజులు లక్ష్యాన్ని తీసుకొని, ఆ తర్వాత మురళీని ఇంట్లో కూడా చదువుకోవచ్చు. మీ కొరకు చాలా సహజం చేస్తారు. డ్రామా అయితే బుద్ధిలో ఉండాలి కదా.

దీనిని వరల్డ్ యూనివర్సిటీ అని అంటారు. కావున ఎక్కడికైనా, అమెరికాకైనా, ఇంకెక్కడికైనా వెళ్ళినా కానీ తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకోవచ్చు. కేవలం ఒక్క వారం రోజులు ధారణ చేసి వెళ్ళండి. భగవంతుని పిల్లలు కావున సోదరీ-సోదరులు అవుతారు కదా. ప్రజాపిత బ్రహ్మ ఉన్నారు కావున వారి పిల్లలందరూ పరస్పరం సోదరీ-సోదరులు అవుతారు. తప్పకుండా గృహస్థ వ్యవహారములో ఉంటూ పరస్పరం సోదరీ-సోదరులుగా ఉన్నట్లయితే పవిత్రముగా ఉండగలుగుతారు. ఇది చాలా సహజము. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. స్వయాన్ని మాయా భూతము నుండి రక్షించుకునేందుకు జ్ఞాన-యోగాలలో నిమగ్నమై ఉండాలి. మోహము రూపీ భూతాన్ని త్యాగము చేసి తండ్రిని ప్రత్యక్షం చేయాలి. జ్ఞానాన్ని వినిపిస్తూ ఉండాలి.

2. చదువుపై పూర్తి ధ్యానమును ఉంచి తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకోవాలి. కల్ప-కల్పపు ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితిలోనూ పోగొట్టుకోకూడదు.

వరదానము:- సమయమనుసారంగా రూప్-బసంత్ గా అనగా జ్ఞానీ మరియు యోగీ ఆత్మగా అయ్యే స్వశాసక భవ

ఎవరైతే స్వశాసకులుగా ఉంటారో, వారు ఏ సమయములో కావాలంటే ఆ సమయములో రూప్ గా అవ్వగలరు మరియు ఏ సమయములో కావాలంటే ఆ సమయములో బసంత్ గా అవ్వగలరు. రెండు రకాల స్థితులను క్షణములో తయారుచేసుకోగలరు. అలా కాకుండా రూప్ గా అవ్వాలనుకున్నప్పుడు

జ్ఞాన విషయాలు గుర్తుకు వస్తూ ఉండడం కాదు. క్షణము కన్నా తక్కువ సమయములో ఫుల్ స్టాప్ పడాలి. శక్తిశాలి బ్రేక్ యొక్క పని ఏమిటంటే - ఎక్కడ వేస్తే అక్కడ పడాలి. దీని కొరకు ఈ ప్రాక్టీస్ చేయండి - ఏ సమయములో ఏ విధితో మనసు-బుద్ధిని ఎక్కడ నిమగ్నము చేయాలనుకుంటే అక్కడ నిమగ్నమవ్వాలి. అటువంటి కంట్రోలింగ్ మరియు రూలింగ్ పవర్ ఉండాలి.

స్లోగన్:- ఎవరైతే తుఫాను తీసుకువచ్చేవారికి కూడా శాంతి అనే బహుమతిని ఇస్తారో, వారే శాంతిదూతలు.

మాతేశ్వరిగారి మధుర మహావాక్యాలు

''మనుష్యాత్మలు పరమాత్మను యాచించేది ఏమిటి మరియు ప్రాప్తి ఏమిటి''

మీరు తల్లి-తండ్రి, మేము మీ పిల్లలము, మీ కృపతో అపారమైన సుఖము లభిస్తుంది... ఇప్పుడు ఈ మహిమ ఎవరి గురించి గాయనము చేసారు? తప్పకుండా పరమాత్మ కొరకే ఈ గాయనము ఉంది. ఎందుకంటే పరమాత్మ స్వయంగా తల్లి-తండ్రి రూపములో వచ్చి ఈ సృష్టికి అపారమైన సుఖాన్ని ఇస్తారు. తప్పకుండా పరమాత్మ ఏదో ఒక సమయములో సుఖము యొక్క సృష్టిని తయారుచేసారు, అందుకే వారిని తల్లి-తండ్రి అంటూ పిలుస్తారు. కానీ మనుష్యులకు సుఖం అంటే ఏమిటి అన్నది తెలియనే తెలియదు. ఈ సృష్టిపై అపారమైన సుఖము ఉన్న సమయములో సృష్టిపై శాంతి ఉండేది, కానీ ఇప్పుడు ఆ సుఖము లేదు. మాకు ఆ సుఖము కావాలి అని ఇప్పుడు మనుష్యులలో తప్పకుండా కోరిక తలెత్తుతుంది, దాని కొరకు కొందరు ధనాన్ని, పదార్థాలను కోరుకుంటారు, కొందరు పిల్లలను కోరుకుంటారు, కొందరైతే మేము పతివ్రతా నారీమణిగా అవ్వాలి, సదా సౌభాగ్యవతిగా ఉండాలి అని కూడా కోరుకుంటారు. కోరికలైతే సుఖానికి చెందినవే ఉంటాయి కదా. కావున పరమాత్మ కూడా ఏదో ఒక సమయములో వారి కోరికను తప్పకుండా పూర్తి చేస్తారు. సత్యయుగ సమయములో సృష్టిపై స్వర్గము ఉన్నప్పుడు అక్కడ సదా సుఖము ఉంటుంది, అక్కడ స్త్రీ ఎప్పుడూ విధవగా అవ్వరు, కనుక వారి కోరిక అపారమైన సుఖమున్న ఆ సత్యయుగములో నెరవేరుతుంది. ఇకపోతే ఈ సమయములో ఉన్నది కలియుగము. ఈ సమయములో మనుష్యులు ఎంతో దుఃఖాన్ని అనుభవిస్తున్నారు. అచ్ఛా!